Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

9440662699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు
- పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu.com
9440662699

అమరావతి, సంపుట(Vol) : 6 సంచిక (Issue): 39, పేజీలు (Pages) :4
ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)
గురువారం, 01-08-2024

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

# 5 నూతన పాలసీలు రూపకల్పనకు ఆదేశం

**పరిశ్రమల శాఖపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష**

**5 నూతన పాలసీలు రూపకల్పనకు ఆదేశం**

**4 ప్రాంతాల్లో కొత్త ఇండస్ట్రియల్ క్లస్టర్లు**

**పారిశ్రామిక ప్రోత్సాహకాలపై సానుకూల నిర్ణయం**

**గతంలో ఒప్పందం చేసుకుని వైసీపీ హయాంలో వెనక్కి వెళ్లిన పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు**

**మల్లవల్లి పారిశ్రామికవాడలో భూముల ధరల తగ్గింపు పై సమీక్ష**

**పరిశ్రమల శాఖ అధికారులతో సిఎం చంద్రబాబు నాయుడు సమీక్ష**



అమరావతి :- రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, తీసుకురావాల్సిన కొత్త పాలసీలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్షించారు. గత పదేళ్ల కాలంలో పెట్టుబడుల కోసం వివిధ సందర్భాల్లో చేసుకున్న ఒప్పందాలు, వాటి ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో సీఎం చర్చించారు. తెలుగుదేశం ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్న సమయంలో రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకోగా...తరువాత వచ్చిన ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా పారిశ్రామిక వేత్తలు వెనక్కి వెళ్లిపోయారని సీఎం అన్నారు. పారిశ్రామిక వేత్తలను ఇబ్బందులు పెట్టడం, రాజకీయ వేధింపులకు గురిచేయడంతో చాలా కంపెనీలు పెట్టుబడుల ఒప్పందాలను రద్దు చేసుకున్నాయని...కొత్త కంపెనీలు కూడా రాలేదని సీఎం అన్నారు.

మళ్లీ పారిశ్రామిక వేత్తల్లో నమ్మకం కల్పించాల్సిన అసవరం ఉందన్నారు. పారిశ్రామిక అవసరాల కోసం తీసుకున్న భూములను కూడా ఇతర అవసరాలకు వినియోగించారని సీఎంకు అధికారులు వివరించారు. వివిధ ప్రాంతాల్లో పరిశ్రమల కోసం సేకరించిన భూముల్లో 1,382 ఎకరాలను ఇళ్ల పట్టాల కోసం అంటూ తీసుకున్నారని అధికారులు తెలిపారు. పేదలకు ఇళ్లు ఇచ్చేందుకు అసవరమైన స్థలం సేకరించి ఇవ్వాల్సి ఉన్నా...పరిశ్రమలకు ఇచ్చే స్థలాలు ఇచ్చారని వివరించారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాల కోసం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 66 శాతం ప్రోత్సాహకాలు చెల్లిస్తే....వైసీపీ ప్రభుత్వంలో 34 శాతం మాత్రమే ఇచ్చారని అధికారులు వివరించారు. దీనిపై సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చే అంశాన్ని పరిశీలిద్దామన్నారు. తద్వారా పెట్టుబడులకు ఆస్కారం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు.

2014 -2019 కాలంలో 64 ఇండస్ట్రియల్ పార్కుల ద్వారా 14,125 ఎకరాలు అందుబాటులోకి తెస్తే....2019 -2024 మధ్య కేవలం 31 పార్కులు అందుబాటులోకి తెచ్చారని అన్నారు. ఇలాంటి పరిణామాలతో పారిశ్రమిక వేత్తలు, పెట్టుబడి దారులు నమ్మకం కోల్పోయారని సీఎం అన్నారు. నాడు ఒప్పందం చేసుకుని వైసీపీ ప్రభుత్వ విధానాలతో వెనక్కి వెళ్లిన వారితో మళ్లీ సంప్రదింపులు జరపాలని, అవసరం అయితే తాను కూడా వారితో మాట్లాడుతానని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే పనులు ప్రారంభించిన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని సీఎం అన్నారు. తద్వారా ఏడాది కాలంలో లక్ష కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ప్రాజెక్టులు పూర్తి చేసి 1,36,260 మందికి ఉపాధి కల్పించాలని అన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా మల్లవల్లి పారిశ్రామిక వాడలో భూముల రేట్లు తగ్గించి...పెట్టుబడులకు ఊతం ఇవ్వాలని సీఎం అదేశించారు. వైసీపీ ప్రభుత్వం దీన్ని పూర్తిగా వివాదాల్లోకి నెట్టేసి...నిర్వీర్యం చేసిందని సీఎం అన్నారు.

5 నూతన పాలసీలు

వచ్చే 100 రోజుల్లో కొత్తగా 5 పాలసీలు తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. నూతన ఇండస్ట్రీయల్ పాలసీ, ఎంఎస్ఎంఇ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎలక్ట్రానిక్, ఐటీ అండ్ క్లౌడ్ పాలసీ, టెక్స్ టైల్ పాలసీలు తీసుకురావాలని అన్నారు. అత్యుత్తమ పాలసీల ద్వారా పెట్టుబడుల ఆకర్షణకు అనువైన వాతారవణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ హబ్ గా చెయ్యాలనే లక్ష్యంతో పాలసీలు రూపొందించాలని అన్నారు. అదే విధంగా కొత్తగా నాలుగు పారిశ్రామిక క్లస్టర్లపై ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్ర అనుమతులు పొందాలని సీఎం అన్నారు.

కుప్పం, మూలపేట, చిలమత్తూరు, దొనకొండ లేదా పామూరులో కొత్త క్లస్టర్స్ ఏర్పాటు చేయాలని..ఈ మేరకు ప్రక్రియ ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. ఆయా క్లస్టర్లలో ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, హార్డ్ వేర్ సంస్థల ఏర్పాటుకు కృషి చేయాలని సిఎం అన్నారు. అలాగే కృష్ణపట్నం, నక్కపల్లి, ఒర్వకల్లు, కొప్పర్తి నోడ్స్ ప్రోగ్రస్ పై చర్చించారు. నక్కపల్లిలో రూ.11,542 కోట్లతో ఏర్పాటు చేసే బల్క్ డ్రగ్ పార్క్, రూ. 60 వేల కోట్లతో ఏర్పాటు అయ్యే %బీూజ% గ్రీన్ హైడ్రొజన్ హబ్, ప్రస్తుతం చర్చలు జరుపుతున్న బిపిసిఎల్ ప్రాజెక్టుల స్థితిగతులపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు.

RAJADHANIVARTALU.COM

# అర్హులైన నిరుపేదలందరికీ 2029 కల్లా గృహాలు

- **వంద రోజుల్లో 1.25 లక్షల గృహాలు, ఏడాదిలో 8.25 లక్షల గృహ నిర్మాణాల లక్ష్యం**
- **కేంద్ర పథకాల ఆసరాతో మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి వర్గాలకు, జర్నలిస్టులకు సరసమైన ధరలకే ఇళ్ల నిర్మాణం**
- **ఇకపై కొత్త లబ్ధిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలం ఇవ్వాలని నిర్ణయం**
- **రాష్ట్ర గృహ నిర్మాణ , సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**



**రాజధాని వార్తలు, అమరావతి:** రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలు అందరికీ 2029 కల్లా శాశ్వత గృహ వసతిని కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గృహ నిర్మాణ శాఖ అధికారులతో నేడు సమీక్ష జరిగిందని, ఈ సమీక్షలో రాష్ట్రంలోని గృహ నిర్మాణ స్థితిగతులపై సుదీరంగా చర్చించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేలా పలు నిర్ణయాలు తీసుకోవడంతో పాటు లక్ష్యాలను కూడా నిర్ధేశించడం జరిగిందన్నారు.

రానున్న వంద రోజుల్లో 1.25 లక్షల గృహాలు, ఏడాదిలో 8.25 లక్షల గృహ నిర్మాణాలు పూర్తిచేయాలనే లక్ష్యాన్ని నిర్ధేశించడం జరిగిందన్నారు. హైదరాబాదులోని సంజీవరెడ్డి నగర్, కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు తరహాల్లో కేంద్ర పథకాల ఆసరాతో మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి వర్గాలకు మరియు జర్నలిస్టులకు సరసమైన ధరలకే ఇళ్లను నిర్మించాలని ఆదేశించారని, అందుకు తగ్గట్టుగా త్వరలోనే సర్వే నిర్వహించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇకపై కొత్త లబ్ధిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిదన్నారు. గత ప్రభుత్వం ఇళ్ల పట్టాల కోసం భూసేకరణ జరిపి లే అవుట్లు వేయని స్థలాల్లోనూ పేదలకు 3 సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఎన్టీఆర్ ఇళ్ల లబ్దిదారుల విషయంలో పక్షపాత పూరితంగా వ్యవహరించి పూర్తి అయిన ఇళ్లకు కూడా చెల్లింపులు చేయలేదన్నారు. ఇటు వంటి బాధిత లబ్దిదారులకు వెంటనే చెల్లింపులు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. పోలవరం ఆర్ అండ్ ఆర్ కింద ఇళ్ల నిర్మాణాన్ని గృహ నిర్మాణ శాఖకు అప్పగించే అంశంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలిచ్చి, మౌలిక సదుపాయాలను కల్పించ లేదని, అటు వంటి లేవుట్లలో కూడా మౌళిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. 2014-19 మరియు 2019-24 మధ్య పోల్చితే గృహనిర్మాణ పథకంలో గత ప్రభుత్వ హయాంలో 9 నుండి 10 వేల కోట్ల వరకూ పేదలకు అన్యాయం జరిగిందని, పేదల ప్రభుత్వం అని చెప్పుకున్న వైసిపి ప్రభుత్వం ఆర్ధిక లాభాన్ని పేదవారికి అందకుండా చేసిందన్నారు. నా ఎస్సీ, ఎస్టీ, బిసి అని చెప్పుకునే గత ముఖ్యమంత్రి వారికి కూడా ఎలాంటి అదనపు లబ్దిలేకుండా చేశారన్నారు. 2014-19 మధ్య కాలంలో యూనిట్ ఖరీదు రెండున్నర లక్షలతో పాటు ఎస్సీ, ఎస్టీలకు అదనంగా రూ.50 లక్షల నుండి రూ.1.00 లక్షల వరకూ లబ్దిచేకూర్చడం జరిగిందన్నారు.

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో రూ.4.00 లక్షల యూనిట్ కాస్టుతో ఇళ్లను వచ్చే ఏడాది మార్చి నుండి మంజూరు చేయడం జరుగుతుందని ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వారిని గుర్తించి లబ్దిచేకూర్చేందుకు త్వరలోనే సర్వే కూడా చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ పి.ఎం.ఏ.వై. పథకం ఆసరాతో చేపట్టిన గృహాల్లో ఇంకా 8 లక్షల గృహాలు ప్రగతిలో ఉన్నాయని, వాటి కూడా తమ ప్రభుత్వం పూర్తిచేయనున్నట్లు మంత్రి తెలిపారు. పిఎంఏవై 2.0 ప్రకారం కొత్తగా లబ్దిదారులను ఎంపిక చేసి ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కోర్టు కేసుల్లో ఉండి ఇళ్లు నిర్మించుకోవడానికి అవకాశం లేని చోట, సంబందిత లబ్దిదారులకు ఇళ్లు ఇచ్చే అవకాశం కొత్త పథకంలో ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.

# గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ చేపడుతున్న వివిధ జీవనోపాధుల పై పూర్తిస్థాయి స్థాయిలో..



**రాజధాని వార్తలు, అమరావతి:** SERP, MSME , NRI వ్యవహారాల శాఖా మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాసు అధ్యక్షతన, గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ ముఖ్య కార్యదర్శి జి. వీర పాండ్యన్ ఆధ్వర్యంలో, గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ ప్రధాన కార్యాలయం లో సెర్ప్ నిర్వహిస్తున్న కార్యక్రమాల పై పూర్తి స్థాయి సమీక్షా చేయడం జరిగింది. ఈ సమీక్షా లో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ నిర్మాణం, సిబ్బంది, స్వయం సహాయక సంఘాలు స్థాయిలో చేపడుతున్న వివిధ జీవనోపాధుల మరియు పించన్ల పంపిణిలు పై పూర్తిస్థాయి స్థాయిలో కూలంకషంగా చర్చించడం జరిగింది.

గ్రామీణ జీవనోపాధుల అభివృద్ధిలో MSME నుండి చేపట్టే కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపట్టే కార్యక్రమాలు మరియు వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టే జీవనోపాధి కార్యక్రమాలను మహిళా సంఘాలకు అనుసంధానం చేయాలనీ సూచించడం జరిగింది.

మహిళా స్వయం సహాయ సంఘాల లోని మహిళల ను లక్షాధికారి మహిళల గానే కాకుండా వారిని మరింత అభివృద్ధి చేసి, మిలినియర్ మహిళలు గా తీర్చిదిద్దాలని దానికి సంబంధించిన ప్రణాళికలను రాబోయే ఆరు నెలలకు సిద్ధం చేయాలనీ సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. స్వయం సహాయ సంఘ సభ్యుల జీవనోపాధుల పై దృష్టి పెట్టి, Farm Livelihoods, Non-Farm livelihoodsద్వారా స్వయం సహాయక సంఘాలు మరియు రైతు ఉత్పత్తిదారుల సంస్థలను మరింత అభివృధి చెయ్యాలని సూచించారు. బ్యాంకు లింకేజ్ రుణాలు ప్రతి సంఘానికి సకాలం లో అందేవిధంగా ఏర్పాటు చేయాలనీ మరియు సంఘ సభ్యులు ఏదో ఒక సుస్థిరమైన జీవనోపాధి ఏర్పాటు చేసుకొనేలా చూడాలని తెలియపరిచారు.

అదేవిధంగా సెర్ప్ ద్వారా చేసే కార్యక్రమాలు ఆరు నెలలకు మరియు సంవత్సర కాలానికి రోడ్ మ్యాప్ తయారు చేసి జీవనోపాధి ప్రణాళికలను తయారుచేయాలనీ సెర్ప్ సంస్థను స్వయం సమృద్ధిగల సంస్థ గా తయారుచేయడానికి సిబ్బంది అందరూ తమ వంతు కృషి చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమం లో SERP ACEO, డైరెక్టర్లు అడిషనల్ డైరెక్టర్లు, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ ప్రకటన



**రాజధాని వార్తలు, అమరావతి:**
నిత్యావసరాలైన బియ్యం, కందిపప్పు, స్టీమ్డ్ బియ్యం ధరలను మరో దఫా తగ్గించాలని నిర్ణయించడమైనది.

- రైతు బజార్లలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో కందిపప్పు కిలో రూ.160 నుంచి రూ.150కీ, బియ్యం రూ.48 నుంచి రూ.46కీ, స్టీమ్డ్ బియ్యం రూ.49 నుంచి రూ.47కీ తగ్గించడమైనది.

- రైతు బజార్లలో ఉన్న ప్రత్యేక కౌంటర్లలో గురువారం నుంచి తగ్గింపు ధరల్లో విక్రయిస్తారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్లకు ఆదేశించడమైనది.

# రాజధాని రైతులకు కౌలు డబ్బులు త్వరలోనే...

**రాజధాని వార్తలు, అమరావతి:** గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లను నాశనం చేసింది. కారణం లేకుండానే టిడ్కో ఇళ్లను తగ్గించేసింది రాబోయే మూడు నెలల్లో టిడ్కో ఇళ్లకు మౌళిక వసతుల కల్పన కు ప్రయత్నాలు చేస్తున్నాం ప్రజలు కట్టిన పన్నుల డబ్బులన్నీ వైసీపీ ప్రభుత్వం వాడేసింది.. రాజధాని రైతులకు త్వరలోనే కౌలు డబ్బులు విడుదల చేస్తామని సీఎం చెప్పారు. ....రాజధానిలో టిడ్కో ఇళ్ల పరిశీలన తర్వాత మీడియా తో మంత్రి నారాయణ..గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లను నాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు మున్సిపల్,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ..ప్రతి మహిళ తన కుటుంబంతో ఆనందంగా గడిపే లా టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టామని అన్నారు..గత ప్రభుత్వ నిర్వాకంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సి వచ్చిందని ఆరోపించారు..సోమవారం ఉదయం రాజధానిలోని టిడ్కో ఇళ్లను మంత్రి నారాయణ పరిశీలించారు..స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్,సీఆర్డీయే కమిషనర్ కాటమనేని భాస్కర్,టిడ్కో ఎండీ సాయి కాంత్ వర్మ తో కలిసి మందడం,దొండపాడు గ్రామాల్లోని టిడ్కో ఇళ్లను పరిశీలించారు..నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు మంత్రి నారాయణ..టిడ్కో గృహ సముదాయాలు పరిసరాలను పరిశీలించారు.. మౌళిక వసతులు ఎంత మేర ఉన్నాయో పరిశీలించారు.దొండపాడు లో టిడ్కో ఇళ్లను పరిశీలించిన తర్వాత మీడియా తో మాట్లాడారు మంత్రి నారాయణ.2014 - 2019 మధ్యలో నిరుపేదల కోసం హై క్వాలిటీ ఇళ్లను నిర్మించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం నుంచి 7 లక్షల 1481 ఇళ్లకు అనుమతి తీసుకొచ్చినట్లు మంత్రి చెప్పారు...టిడ్కో ద్వారా ఇళ్లు నిర్మించెలా 5 లక్షలకు పాలనాపరమైన అనుమతులు జారీ చేశామని చెప్పారు..వీటిలో స్థలం ఉన్న చోట ముందుగా 4,54,704 ఇళ్లకు టెండర్లు పిలిచామని...మిగిలిన వాటికి స్థలం ఎంపిక చేయాలని కలెక్టర్లకు సూచించామన్నారు.. టెండర్లు పిలిచిన వాటిలో 3 లక్షల 13 వేల 832 ఇళ్లు నిర్మాణం ప్రారంభం కాగా....77 వేల 371 ఇళ్లు 90 నుంచి 100 శాతం పూర్తయినట్లు మంత్రి తెలిపారు..మరో 64,245 ఇళ్లు 50 నుంచి 75 శాతం,49,325 ఇళ్లు 25 నుంచి 50 శాతం పూర్తయ్యాయని చెప్పారు..ఇక లక్షా 22 వేల ఇళ్లు 10 నుంచి 25 శాతం లోపు గతంలోనే పూర్తయ్యాయని అన్నారు. మొత్తం ఇళ్లను గత వైసిపి ప్రభుత్వం 2 లక్షల 62 వేల 216 కు తగ్గించడమే కాక కేవలం లక్షా 67 వేల ఇళ్లు మాత్రమే పూర్తి చేసిందని విమర్శించారు..వీటిలోనూ 77 వేల ఇళ్లు తమ హయాంలో నిర్మాణం పూర్తి చేసినట్లు చెప్పారు. టిడ్కో గృహాలు,కిటికీలు,తలుపులు అన్నీ హై క్వాలిటీ తో నిర్మంచేలా ప్లాన్ చేశామన్నారు...గృహ సముదాయాలు వద్ద భూగర్భ డ్రైనేజీ,షాపింగ్ కాంప్లెక్స్,అంగన్వాడీ స్కూల్,కమ్యూనిటీ హాల్ ఉండేలా డిజైన్ చేశామన్నారు..2019 లో వచ్చిన వైసిపి ప్రభుత్వం ఈ స్కీం ను పూర్తిగా నాశనం చేసిందని మండిపడ్డారు...రాజధానిలోని టిడ్కో గృహాల కు వచ్చే మూడు నెలల్లో పూర్తి స్థాయిలో మౌళిక వసతులు కల్పించేలా ముందుకెళు_న్నమన్నారు..వైసిపి ప్రభుత్వం ప్రజలు కట్టిన ఇంటిపన్ను,నీటి పన్ను వంటి అన్ని రకాల పన్నుల ద్వారా వచ్చే ఆదాయం కూడా వాడేసిందన్న మంత్రి...ఆసియన్ ఇన్ఫ్రాబ్యాంక్ ద్వారా 5350 కోట్ల నిధులు వస్తె కేవలం 240 కోట్లు మాత్రమే గత ప్రభుత్వం ఉపయోగించుకున్నట్లు మంత్రి తెలిపారు...గత ఆర్థిక సంవత్సరంలో 15 వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా వచ్చిన 550 కోట్లకు యూసి లు ఇస్తే మరో 1100 కోట్లు వచ్చేవని...ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆ నిధులు కూడా రాలేదన్నారు..ప్రస్తుతం సీఆర్డీయే లో ఒక్క పైసా కూడా లేదని అన్నారు...

రాజధాని రైతులకు కౌలు డబ్బులు త్వరలోనే విడుదల చేస్తామని సీఎం. తనతో చెప్పారని మంత్రి నారాయణ తెలిపారు...మరోవైపు టిడ్కో లబ్ధిదారులను బ్యాంకులు ఇబ్బంది పెట్టకుండా రీపేమెంట్ గడువు పెంచేలా బ్యాంకులతో మాట్లాడతామని మంత్రి నారాయణ చెప్పారు.

RAJADHANIVARTALU.COM

# బీఎస్పీ తమిళనాడు ఆర్మ్ స్ట్రాంగ్ హత్యపై - చెన్నైలో చేపట్టిన ర్యాలీలో దర్శకుడు పా.రంజిత్ అన్న పూర్తి ప్రసంగం



భారతీయ సమాజంలో మనుషులకు కులం ద్వారానే గుర్తింపు ఉంటుంది. మన దేశంలో కాశ్మీర్ నుంచి, కన్యాకుమారి వరకు.. కోహిమా నుంచి కచ్ వరకు.. దళిత జాతి ప్రజలు విస్తరించి ఉన్నారు. అధికారిక లెక్కల ప్రకారం దళితుల జనాభా దేశ జనాభాలో సుమారు 22%. అంటే అందరికంటే మెజారిటీ ప్రజలు దళితులే. మరి "ఎన్నికల ప్రజాస్వామ్యం" ఉన్న దేశంలో మెజారిటీ ప్రజలదే అధికారం ఉండాలి. కానీ ఏం జరుగుతుంది? ఒకప్పుడు చదువుకుంటే నాలుకలు కోసిన బ్రాహ్మణులతో సమానంగా, రిజర్వేషన్ ఉపయోగించుకుని చదువుకున్న అత్యధిక విద్యావంతులు ఈ దళిత ప్రజలే.. అయినా ఎందుకు ఈ రాజకీయ వెనుకబాటు? "మైనారిటీ అంటే సంఖ్య కాదు.. ప్రజలకున్న హక్కులు, అధికారం స్థాయిని బట్టి సమాజంలో మైనారిటీ స్థాయి నిర్ణయించబడాలి" అన్న బాబాసాహేబ్ అంబేద్కర్ మాటలు మనం ఒకసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది.

అంబేద్కర్ తన కుటుంబాన్ని, భవిష్యత్తును, జీవితాన్ని త్యాగం చేసి దళిత జాతి ప్రజలకు రాజకీయ హక్కులు సాధించి పెట్టారు. ఓటు హక్కుతో పాటుగా, చట్ట సభల్లో దళిత, గిరిజన ప్రజల తరపున ప్రాతినిధ్యం వహించేందుకు "రాజకీయ రిజర్వేషన్"లు కల్పించారు. ఆ చట్టసభల్లో రిజర్వేషన్ ద్వారా కల్పించిన ప్రాతినిధ్యంతో అధికారంలో భాగస్వాములై, తరాల వెనుకబాటుతనాన్ని పోగొట్టుకుని ఆత్మగౌరవంతో, తలెత్తుకుని బ్రతికే అవకాశం ఉన్నా.. ఎందుకు అది నెరవేరడం లేదని మనం ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. రిజర్వేషన్ ద్వారా వచ్చిన విద్యావంతులు, ఉన్నత ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు సమాజంలో "సౌకర్యాలను" పొందే సుఖమైన జీవితాన్ని అనుభవిస్తున్నారే కానీ... ఆశించిన ఆత్మగౌరవాన్ని, సమానత్వాన్ని మాత్రం పొందడం లేదు.. ఎందుకని?

ఎందుకంటే.. మనమంతా ఒక్కటిగా లేము... ముఖ్యంగా "రాజకీయంగా" ఒక్కటిగా లేము. రాజకీయంగా ఒక "ఉమ్మడి లక్ష్యం" లేదు. గతం నుంచి నేర్చిన గుణపాఠాలు వ్యక్తిగతంగా ఉన్నంత బలంగా... "ఒక జాతి"గా మనకు లేదు. మంచి బట్టలు, మంచి చదువు, మంచి జీవితం ఉంటే చాలు.. ఓర్వలేని తనంతో... "మీరు మాతో పాటు సమానమా" అని చంపడానికి కూడా వెనుకాడని, అలా ఉన్నందుకు చంపేందుకు వీళ్లు "అర్హులే" అన్న విధంగా ఈ సమాజం ఉంది అంటే కారణం మనలోని అనైఖ్యతనే.

తెల్లవారుజామున రోడ్లు ఊడ్చే ఒక స్త్రీని మనకు సంభందం లేనిదని మనం అనుకుంటాం కానీ... మనం ఎంత చదువుకున్నా, ఎంత పెద్ద ఉద్యోగం చేసినా, ఎంత డబ్బు సంపాదించినా... ఆ రోడ్డు ఊడిచే స్త్రీది, మనది "ఒకే కులం" అనే ఆలోచనతో ఈ సమాజం చూస్తుంది. కానీ ఆ కష్టజీవిని మాత్రం "మన" అని మనం అనుకోము. అలాంటి మన ఆలోచనలే మనల్ని ఒక్కటిగా ఉండనీయడం లేదు. ఆ రోడ్లు ఊడ్చే స్త్రీలాంటి ప్రజలు వేసిన ఓట్లతోనే అగ్రవర్ణ రాజకీయ పార్టీలు అధికారంలోకి వస్తున్నాయి. కానీ అలాంటి వాళ్ళ దగ్గరికి మనం వెళ్లి, మేము మీ వాళ్ళమే, మీ పిల్లలమే, మీ సోదరులమే అని చెప్పి... మాలాగా మీరు కూడా మారాలి అంటే.. మనమంతా ఒక్కటిగా ఉండి ఆ రాజకీయాన్ని మన చేతిలోకి తెచ్చుకోవాలన్న స్ఫూర్తి వాళ్లకి కలిగిస్తే... ఎందుకు మన రాజ్యం రాదు?

మొన్న జరిగిన ఎన్నికల ఫలితాలు మనం చూశాం. సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. పదుల సంఖ్యలో మాత్రమే సీట్లు ఉన్న అగ్రవర్ణ రాజకీయ పార్టీల నేతలు చక్రం తిప్పారు. కానీ అదే లోకసభలో ఉన్న 84 ఎస్సీ సీట్లు, 47 ఎస్టీ సీట్లు.. ఆ వర్గాల ప్రజలకు ప్రాతినిధ్యం వహించే పార్టీల చేతుల్లో ఉంటే... అలా రిజర్వేషన్ ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధులు అదే వర్గాల ప్రజల కోసం పనిచేస్తే... అధికారంలో భాగస్వాములై.. మన ప్రజల జీవితాలను బాగు చేసుకోమా? ఆ అధికారంతో ఆత్మగౌరవాన్ని సాధించుకోమా? హత్యలు, అత్యాచారాలు, పరువుహత్యలు, ఆత్మహత్యలు, అవమానాలు, ఆకలి చావుల నుంచి మన ప్రజలను రక్షించుకోమా?

ఇటీవల చెన్నై నగరం నడిబొడ్డున %దీస్రా% రాష్ట్ర అధ్యక్షుడు "ఆర్మ్ స్ట్రాంగ్" అన్నను నరికి చంపితే... పేరుమోసిన రాజకీయ పార్టీలలో, పెద్ద పదువుల్లో ఉన్న రాజకీయ నాయకులు నోరు మెదపని పరిస్థితి. రాజ్యాంగాన్ని, ప్రజల హక్కులను కాపాడుతామని వాగ్దానం చేసి.. బహుజన ప్రజలు, ముఖ్యంగా "దళిత ప్రజల ఓట్ల"తో తమ అస్తిత్వాన్ని నిలబెట్టుకున్న పార్టీ నాయకులు... ఒక్క మాట మాట్లాడలేదు. వాళ్లేందుకు మాట్లాడుతారు? వాళ్లకి కేవలం మన ఓట్లు కావాలి అంతే.. అ పార్టీలలోని మన దళిత ప్రజాప్రతినిధుల పరిస్థితి అయితే బానిస బ్రతుకులకన్నా హీనం. అదిగో ఆ పరిస్థితిని "గుండె ధైర్యంతో" ప్రశ్నించాడు... దర్శకుడు పా. రంజిత్.

"అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్ తో, దళిత ప్రజల ఓట్లతో ఎన్నికైన దళిత ఎమ్మెల్యేలు, ఎంపీలు వారి జాతి ప్రజల తరపున మాట్లాడకపోతే వారి సభ్యత్వాన్ని రద్దు చేయాలి" అనే దమ్మున్న ప్రకటన చేశాడు. ఆర్మ్ స్ట్రాంగ్ అన్న హత్య విషయంలో మాకు న్యాయం జరగకపోతే.. చెన్నై నగరంలో దళిత జాతి ప్రజలు 40% మందిమి ఉన్నాం "గుర్తుపెట్టుకోండి" అని పాలకవర్గాలకు గట్టి హెచ్చరిక పంపారు. ఇన్నాళ్లు దళిత వాడలను, దళిత ప్రజల్ని కేవలం "ఓటు బ్యాంకు"గా చూసే రాజకియ పార్టీలకు ఒళ్ళు జలదరించే హెచ్చరిక ఇది. ఒక్కసారి ఆలోచించండి.. మనం ఈ సమాజంలో "సురక్షితంగా లేము".. వాళ్లకి అణిగిమణిగి ఉన్నంతవరకు మనం మంచివాళ్ళం ఎపుడైతే మనం వాళ్ళతో సమానమని అంటామో అప్పుడు మనం రౌడీలం అవుతాం, అర్బన్ నక్సలైట్లం అవుతాం, దేశ ద్రోహులం అవుతాం.. సులభంగా "మన వ్యక్తిత్వాన్ని" హత్య చేస్తారు... ఇది మన పని ప్రదేశాల్లో జరిగే సాధారణ విషయం.. ఇది మనందరికీ తెలిసిందే...వాళ్ల అధికారాన్ని ప్రశ్నించాడు కాబట్టే ఆర్మ్‌స్ట్రాంగ్ అన్నని... కులం కత్తికి బలితీసుకున్నారు.

అందుకే మనం ఒక్కటిగా ఉండాలి... వేరే వాడిని అనే ముందు.. మన కోసం మాట్లాడాల్సిన మన ప్రజా ప్రతినిధులు, అగ్రవర్ణ రాజకీయ పార్టీల్లో బానిసలుగా ఉన్న మన ప్రజా ప్రతినిధులకు బుద్ధి చెప్పాలి... మనం ఒక్కటిగా ఉండాలి. ఒక్కటిగా "రాజకీయ గొంతుని" వినిపించాలి. లేదంటే ఇపుడు కనిపించని బానిసలుగా ఉన్న మనం.. మన భావితరాలను, సూటు, బూటు వేసుకుని ఇంగ్లీష్ మాట్లాడే "బానిసలుగా" మారుస్తాం.

చివరగా ఒక్కమాట గుర్తు చేసుకుందాం... అంబేద్కర్ రాసిన "రాజ్యాంగంలో.. హక్కులే కాదు, అధికారమూ ఉంది".. కానీ ఆ అధికారాన్ని వాళ్ళు అనుభవిస్తూ.. మనల్ని మాత్రం ఆ హక్కుల కోసం రోడ్లపై కూర్చోబెడుతున్నారు. కానీ మనం రాజకీయ ఐక్యతతో, ఓటు హక్కుతో ఆ అధికారాన్ని సాధించుకుందాం.

– జై భీమ్

RAJADHANIVARTALU.COM

## వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్

మంగళగిరి ఎపిఐఐసి టవర్స్ వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో గురువారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కమీషనర్

వర్షాలు పడుతున్నందున అంటు వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

వ్యాధుల బారినపడి ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దని ప్రజల్లో అవగాహన కల్పించాలి

స్థానిక ప్రచార సాధనాలద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలి

రేడియో జింగిల్స్ , ఎఫ్ ఎం , లోకల్ ఛానళ్ల ద్వారా ప్రబలుతున్న వ్యాధులపై ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలి

రాష్ట్ర స్థాయిలో అవగాహన కల్పించేందుకు ఐ అండ్ పిఆర్ డైరెక్టర్ ను సంప్రదించాలి

మలేరియా , డెంగ్యూ, చికున్ గున్యా ప్రబలేందుకు అవకాశమున్న ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలి

ప్రజల్ని అప్రమత్తం చేసేందుకు , అవగాహన కల్పించేందుకు వ్యక్తిగత మొబైల్ నంబర్లకు మెసేలు పంపించేలా చర్యలు తీసుకోవాలి

వ్యాధుల నియంత్రణ విషయంలో లక్ష్యాలకు మించి పనిచేయాలి

డయేరియా విషయంలో 24 గంటలూ పర్యవేక్షణ ఉండాలి

డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం ఏడీ డాక్టర్ సుబ్రమణ్యేశ్వరి, జేడీ డాక్టర్ మల్లేశ్వరి , ఎన్వీబిడిసి ప్రోగ్రాం డీడీ రామనాధరావు , స్టేట్ కన్సల్టెంట్లు సమీక్షలో పాల్గొన్నారు.

BUY / SELL CAPITAL
AMARAVATI CRDA
LPS PLOTS
9440662699

# వైయస్ఆర్ సీపీ ధర్నాకు ఐయూఎంఎల్ మద్దతు

**ధర్నాలో పాల్గొన్న ఐయూఎంఎల్ ప్రతినిధులు అబ్దుల్ వాహబ్, హ్యారిస్**

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ చేస్తున్న పోరాటానికి వాహబ్, హ్యారిస్ ఏం మాట్లాడారంటే..

ఉగ్రవాదం అనేది పలు రకాలు. ప్రభుత్వం స్వయంగా చేసేది. అదే ప్రభుత్వ ఉగ్రవాదం. మరొకటి విప్లవ, సంఘవిద్రోహు ఉగ్రవాదుల ఉగ్రవాదం. మా ఐయూఎంఎల్ ఏ ఉగ్రవాదానికి ఆయన ప్రతిపక్షంలో ఉండొచ్చు. కానీ ఎవరికి తెలుసు. రేపు ఆయన ఏకంగా ప్రధాని కావొచ్చు. ప్రభుత్వ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా వైయస్ జగన్ పోరాడుతున్నారు. వైయస్ జగన్‌కి మా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న దాడులను



ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) అండగా నిలుస్తుందని, ధర్నాకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని ఐయూఎంఎల్ ప్రతినిధులు అబ్దుల్ వాహబ్, హ్యారిస్ అన్నారు. ఢిల్లీలో వైయస్ఆర్ సీపీ నిరసన కార్యక్రమంలో పాల్గొని, ఫొటో గ్యాలరీని సందర్శించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అయినా వ్యతిరేకి. ప్రజాస్వామ్య వ్యవస్థలో మాట్లాడే హక్కు ఎవరికైనా ఉంటుంది. వైయస్ జగన్ సీఎం అయ్యారు. ఆయనను తొలిసారిగా 2004లో చూసినప్పుడు, ఆయన భవిష్యత్తులో ముఖ్యమంత్రి అవుతారని అస్సలు ఊహించలేదు. అదే వైయస్ఆర్ కుమారుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. ఈరోజు తీవ్రంగా ఖండిస్తున్నాం. వైయస్ జగన్‌గారికి, ఆయన పార్టీకి మా పూర్తి మద్దతు ఉంటుంది. ఈ పోరాటంలో మేము వారికి అండగా ఉంటాం అని ఈ సందర్భంగా అబ్దుల్ వాహబ్, హ్యారిస్ ప్రకటించారు.

# కేంద్రం వెంటనే జోక్యం చేసుకోవాలి, దాడులపై విచారణ చేపట్టాలి

**ఏపీని టీడీపీ మరో మణిపూర్‌లా మారుస్తుంది**

**కేంద్రం వెంటనే జోక్యం చేసుకోవాలి,దాడులపై విచారణ చేపట్టాలి**

**వైయస్ఆర్ సీపీకి మా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం**

**పార్లమెంట్‌లోనూ వైయస్ఆర్ సీపీతో కలిసి పనిచేస్తాం**

**శివసేన ఎంపీ, ఆ పార్టీ లోక్‌సభ పక్షనేత అరవింద్ సావంత్**

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతున్నా.. కేంద్రం ఇలాగే కళ్లు మూసుకుని కూర్చుంటే, ఏపీ మరో మణిపూర్ అవుతుందని, ఇది ఏ మాత్రం సరికాదని, వెంటనే జోక్యం చేసుకోవాలని శివసేన ఎంపీ, ఆ పార్టీ లోక్‌సభ పక్ష నేత అరవింద్ సావంత్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో వైయస్ఆర్ సీపీ చేపట్టిన నిరసన కార్యక్రమానికి హాజరై సంఘీభావం తెలిపారు. ఏపీలో టీడీపీ గూండాలు చేసిన దాష్టీకాలపై ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని సందర్శించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు అరవింద్ సావంత్ ప్రకటించారు.

ఈ సందర్భంగా అరవింద్ సావంత్ ఏమన్నారంటే..

నేను శివసేన లోక్‌సభ పక్ష నేతను. మా ఆత్మకు క్షోభ కలిగించే ఘటనలు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్నాయి. మేము గతంలో చంద్రబాబుతో కలిసి, కూటమిలో ఉన్నాము. ఎన్డీఏలో కూడా కొనసాగాం. శివసేన పార్టీలో చీలిక వచ్చినప్పుడు, చాలా మంది పార్టీని వీడారు. కానీ ఉద్ధవ్ ఠాక్రే గట్టిగా నిలబడ్డారు. సరిగ్గా అలాగే వైయస్ జగన్ కూడా రాజకీయాల్లో అలా నిలబడ్డారు. అందుకే మేము మా పార్టీలో వైయస్ జగన్ గురించి మాట్లాడుకుంటాము. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా, అన్నీ తట్టుకుని వైయస్ జగన్ నిలబడ్డారు. ప్రజల మద్దతుతో సీఎం అయ్యారు.

నేను ఈరోజు ధర్నాలో కొన్ని చిత్రాలు, వీడియోలు చూశాను. రాజకీయాల్లో గెలుపు, ఓటములు ఉంటాయి. కానీ, ఈ తరహాలో ప్రతీకార దాడులు, కక్ష సాధింపు సరికాదు. ఈరోజు అధికారంలో ఉండొచ్చు. రేపు దాన్ని కోల్పోవచ్చు. కానీ, ఈ విధంగా గెలిచిన తరవాత, ఓడిన పార్టీపై దాడులు చేయడం, ఆ పార్టీ నాయకులను ఎంచుకుని మరీ చంపడం, వారిపై దాడులు చేయడం, వారి ఆస్తులు ధ్వంసం చేయడం.. ఏ మాత్రం సమర్థనీయం కాదు. ఏపీలో సీఎం కొడుకు ఏకంగా రెడ్ బుక్ పట్టుకుని తిరుగుతున్నాడు. విపక్షంపై దాడులను ప్రోత్సహిస్తున్నాడు. రాజకీయాల్లో ఈ తరహా చర్యలు ఏ మాత్రం సరికాదు.

ఏపీలో జరుగుతోందే.. మహారాష్ట్రలో కూడా కొనసాగుతోంది. ఈడీ దాడులు. సీబీఐ కేసులు. వేధింపులు. నువ్వు ఈరోజు అధికారంలోకి రావొచ్చు. రాకపోవచ్చు. రాజకీయాల్లో గెలుపు, ఓటమిలు సహజం. దేన్ని అయినా స్వీకరించాలి. అంతేకానీ, ఈ తరహాలో విపక్షంపై దాడులు, వేధింపులు సరికాదు. అందుకే వైయస్ జగన్‌కి, ఆయన పార్టీకి అండగా నిలవడానికి, మద్దతు ఇవ్వడానికి ఇక్కడికి వచ్చాను. మా ముంబైలో తెలుగు ప్రజలు చాలా మంది ఉన్నారు. వారిలో ఎవరు తెలంగాణ, ఆంధ్ర వారెవరో కూడా తెలియదు. నేను కేంద్ర ప్రభుత్వానికి ఒక విషయం స్పష్టం చేస్తున్నాను. ఏపీలో ఇంత జరుగుతున్నా, మీరు ఇలాగే కళ్లు మూసుకుని కూర్చుంటే, అది మరో మణిపూర్ అవుతుంది. ఇది ఏ మాత్రం సరికాదు. కాబట్టి, వెంటనే జోక్యం చేసుకోండి. ఆంధ్రప్రదేశ్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా చూడండి. ఈ పోరాటంలో మేము వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్తి అండగా నిలుస్తాము. పార్లమెంటులో కూడా వారితో కలిసి పని చేస్తాం అని ప్రకటించారు అరవింద్ సావంత్.

# ఏదైనా ఉంటే.. నాతోనే తేల్చుకోండి !

**జాతీయ మీడియాతో వైయస్ జగన్ కీలక వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ: ఏపీలో కూటమి ప్రభుత్వ అరాచక పాలనకు నిరసనగా ఢిల్లీలో ధర్నా చేసిన వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి.. జాతీయ మీడియా ఛానెల్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలలో కీలక వ్యాఖ్యలు చేశారు. అమాయక జనాలపై



దాడులు ఆపాలని, ఏదైనా ఉంటే తనతో తేల్చుకోవాలని రాజకీయ ప్రత్యర్థులకు ఆయన పిలుపు ఇచ్చారు.

ఎన్డీటీవీ ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ..

"కావాలంటే నన్ను టార్గెట్ చేయండి. అమాయక ప్రజలు, కార్యకర్తల్ని ఎందుకు టార్గెట్ చేస్తున్నారు?. మీకు ఓట్లు వేయని ప్రజల్ని ఎందుకు టార్గెట్ చేస్తున్నారు?. ఇదసలు మానవత్వం అనిపించుకోదు.

ఏదైనా ఉంటే.. తేల్చుకోవాలనుకుంటే.. నాతోనే తేల్చుకోండి. నన్ను చంపాలనుకుంటే చంపేయండి. నాపై ఉన్న కోపాన్ని అమాయకులపై ఎందుకు చూపిస్తారు?" అని వైయస్ జగన్ సూటిగా నిలదీశారు.

**మద్దతు తెలిపిన అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు**

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో క్షీణించిన శాంతిభద్రతలు, దాడులపై వైయస్ఆర్‌సీపీ ఫొటో గ్యాలరీ ఏర్పాటు చేసింది. న్యూఢిల్లీలోని జంతర్ మంతర్‌లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం నిరసన కార్యక్రమం అనంతరం పార్టీ శ్రేణులు, మీడియాను ఉద్దేశించి మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడారు.నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి సోదరుడికి, స్నేహితుడికీ, ప్రతి అక్కచెల్లెమ్మకు మనస్ఫూర్తిగా ఒకవైపు కృతజ్ఞతలు. మరోవైపున ఇక్కడికి రాలేకపోయినా సంఘీభావం తెలిపిన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అక్కచెల్లెమ్మలకు,అన్నదమ్ములకు, అవ్వాతాతలందరికీ మనసారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు ఇక్కడికి వచ్చి జరిగిన వాస్తవాలు తెలుసుకోవడంతో పాటు, జరిగిన వాస్తవాల మీద వాళ్ల అభిప్రాయాలు తెలియజేస్తూ మనకు సంఘీభావం తెలిపిన ప్రతి పార్టీకి, వాళ్ల నాయకులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదే విధంగా ప్రతి మీడియా హౌస్ నుంచి వచ్చిన ప్రతి జర్నలిస్టు... ఇక్కడికి వచ్చి ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకున్నారు కాబట్టి.. వాళ్లు కూడా ఆంధ్రరాష్ట్రంలో జరుగుతున్న హేయమైన పనుల మీద గళం విప్పాలని విన్నవించుకుంటున్నాను.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call

## 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎఫ్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699


# గత ప్రభుత్వంలో జరిగిన భూ కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించండి



**సీపీఐ నేతలపై గత ప్రభుత్వం బనాయించిన కేసులను ఎత్తేయండి**

**సీఎం చంద్రబాబుకు సీపీఐ నేతల వినతి**

**రాజధాని వార్తలు, అమరావతి:** రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కుంభకోణాలపై సమగ్ర విచారణ చేయాలని సీఎం చంద్రబాబు నాయుడుని సీపీఐ నేతలు కోరారు. ఒక్క కడప జిల్లాలోనే వేలాది ఎకరాల కబ్జాకు గురయ్యాయని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్ల దహనంపై విచారణ చేయాలన్నారు. మూడు రాజధానుల పేరుతోనూ విశాఖపట్నం, విజయనగరం, ప్రకాశం జిల్లాల్లో వేలాది ఎకరాలు అన్యాక్రాంతం చేశారని వివరించారు. పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాల ప్రజలను బెదిరించి గత పాలకులు భూములు కాజేశారని ఫిర్యాదు చేశారు. భూములు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని, భూ కుంభకోణానికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడిని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, నేతలు ముప్పాళ్ల నాగేశ్వరరావు, అక్కినేని వనజ, జల్లి విల్సన్, జే.వి.ఎస్.ఎన్.మూర్తి, ఓబులేసు కలిసి పలు అంశాలపై వినతి పత్రం అందించారు. అమరావతి, పోలవరం నిర్మాణం, విద్యుత్, ఆర్టీసీ ఛార్జీల భారాలు, విభజన హామీల అమలు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడినందుకు సీపీఐ నేతలు, అనుబంధ సంఘాల నేతలపై గత ప్రభుత్వం కేసులు బనాయించిందని, వాటిని ఎత్తేవేయాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని, నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. పోలవరంను మొదటి దశ వరకే పరిమితం చేయాలనే నిర్ణయాన్ని గత ప్రభుత్వం సమర్థించడం విచారకరమని, 45.72 మీటర్ల ఎత్తులోనే నిర్మాణం జరగాలని కోరారు. ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు పరం కాకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు సీపీఐ నేత నారాయణ మధ్య కాలేజీ రోజుల అంశం గురించి ఆసక్తికరమైన చర్చ జరిగింది. నాడు చేసిన రాజకీయ పోరాటాలు, విద్యార్థి రాజకీయాలను నెమరువేసుకుని కాసేపు ఉల్లాసంగా గడిపారు.


BUY / SELL AP CAPITAL AMARAVATI CRDA LAND POOLING PLOTS 9440662699

BUY / SELL CAPITAL AMARAVATI CRDA





Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan